శరత్‌బాబు, శరణ్య, సిల్క్‌స్మిత ఆ మూడు ముఖ్యపాత్రలు పోషించారు. శ్రీకాంత్ చిత్ర సంస్థపై నిర్మించిన యీ చిత్రంలో శృంగారపరంగా బాగా పోటు చేసుకున్నది.

చిత్రానికి దర్శకుడు అశోక్‌కుమార్, అంటనగరాలలో సంధ్య 35, మీరా, శ్రీదేవి, కుమార్, కోణార్క్, కిష్ మహల్ థియేటర్లలో చిరుద [illegible] అలుపనది.

[illegible]

[illegible] హిందీనలంవచిత్ర నిర్మాత [illegible] స్లా స్వీయ దర్శకత్వంలో నిర్మిం నవాబ్ పూర్వకాలపు ప్రేమ కథ [illegible] కాలను ఆధారానికి తెస్తుంది. [illegible] పాత్రలా చిత్రాలకు భిన్నంగా రాజ్ [illegible] స్లాపావాపంగా నిర్మించిన ఈ ప్రేమ కథాచిత్రానికి డా. రహమసూమ్ రెజా సంభాషణలు సమకూర్చారు. కమల్‌ధ్యాం [illegible] సంగీత దర్శకత్వం వహించారు.

నటీనటులు రిషికపూర్, వరా. విజయేంద్ర, బిందు, అంజాద్ ఖాన్, మోహన్‌చోటి, రీటాభాదురి, సజీల్ షోలా.

శ్రీ విత్తానంద ఫిల్మ్స్ ద్వారా నవీన పిక్చర్స్ విడుదల చేసిన ఈ చిత్రం అంటనగరాలలో దిల్‌షాద్, మిలప్ థియేటర్లలో ప్రదర్శింపబడుతోంది. (ఎన్.బి.ఆర్)

పెళ్లాంతో ప్రేమ యాత్ర వీడియో ఫిలిం

[illegible] అనేక నాటకాలల్లో నటించి దర్శకత్వం వహించి ప్రేక్షకులచేత ప్రశంసలందుకొన్న అనుభవంతో రాజ్ ఇంటర్నేషనల్ ఫిలిం సంస్థపై బి. మణి [illegible] దర్శకత్వంలో గీతా సత్యం సమర్పణలో సుభద్రాదేవి నిర్మిస్తున్న [illegible]లాంతో 'ప్రేమయాత్ర' వీడియో చిత్రం షూటింగు ఈనెల 9వ తేదీ [illegible]లం నికింద్రాబాద్‌లోని ప్రవేట్ [illegible]లో ప్రారంభం అయింది.

[illegible]దు చంద్రకాంత్ దేవుని పటా [illegible] ఇచ్చారు. తొలి షాట్‌గా [illegible] హీరోయిన్ ప్రజీత్‌రెడ్డిలపై [illegible]ను మణిరావు చిత్రీకరించారు.

[illegible]గా కామెడీ, సెంటిమెంట్ [illegible]లంతో అవుట్ డోర్ వాతావరణ [illegible]ర్శిస్తున్న ఈ చిత్రంలో [illegible]లుంటాయనిఅగోనచెప్పారు. [illegible] షూటింగ్ హైదరాబాద్ పరిసరాల్లో ఈనెల 20వ తేదీ [illegible] జరుగుతుంది. షూటింగ్ పూర్తి చేసుకొని వెంటనే మరో వీడియో చిత్రం ప్రేమా బంధ్ యూ ప్రారంభిస్తున్నాయని ఆయన చెప్పారు. ఈ చిత్రం లేడీ ఓరియంటెడ్ సబ్జెక్ట్‌తో నిర్మిస్తున్నామని ఆయన అన్నారు. ఆ పిదప మరో రెండు వీడియో చిత్రాలు తీస్తామని నూతన నటీనటులకు అవకాశం కల్పిస్తామని తెలిపాడు.

ఈ చిత్రంలో ఈ. ప్రజీత్‌రెడ్డి, ప్రేమిలాబ్, మనోజ్‌కుమార్ రాజేందర్ రెడ్డి విజయ్, ఫక్రుద్దీన్, స్పందన తదితరులు నటిస్తున్నారు.

ఈ చిత్రానికి కెమెరా జాకీర్, మేకప్ [illegible]యం.యస్ శంకర్, [illegible] క్రిస్టోఫర్, ప్రొడక్షన్ కంట్రోలర్ దేవేందర్, అసిస్టెంట్ డైరెక్టర్ వి. అంజనీయులు ఆర్గానైజర్ డైరెక్టర్ పోగులకొండ సత్యనారాయణ సహ నిర్మాతలు బి. వెంకట రామకృష్ణ నరసింహ, జగన్నాథ్ అర్జాదాదేవి, నిర్మాత శ్రీమతి సుభద్రాదేవి సమర్పణ గీతా సత్యం కథ, మాటలు స్క్రీన్‌ప్లే దర్శకత్వం బి. మణిరావు.

మహాబాషా నటి సురేఖ

1978 సంవత్సరంలో 'దక్షిణా [illegible]' చిత్రంలో పేరిపాత్రద్వారా తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయం అయ్యింది సురేఖ. ఆ సమయంలోనాన్నెం [illegible]లో కేవ పరిగిరి [illegible]. ఆ తర్వాత ప్రవేశంగా ప్రజ్ఞావ్యాసం చేస్తూనే మళయాళంలో [illegible] 30చిత్రాల్లోను, తమిళంలో [illegible]చిత్రాల్లోను నటిస్తూనే ఆంధ్రాబాద్ యూనివర్శిటీనుంచి హిందీలో సాహిత్యరత్న పట్టాబాద్ తీసుకుంది. అలహాబాద్ యూనివర్శిటీలో ఎం.ఫిల్ చేస్తూనే, ఇప్పుడు మిగిలి రెండవ సంవత్సరం చదువులోంది సురేఖ.

మళయాళంలో సూపర్‌వైజర్ భరతన్ దర్శకత్వంలో 'తకారా' చిత్రములో నటించింది. కన్నడంలో 'నిళ్ళకిరియా ఇనకల్లు' చిత్రంలో ప్రఖ్యాత [illegible]ను సిద్దిలింగయ్య దర్శకత్వంలో నటించింది. తెలుగు, ఇంగ్లీషు, హిందీ తమిళం, మలయాళం, కన్నడం అరు భాషలలో అనర్గళంగా మాట్లాడగలదు. చదువగలదు సురేఖ. ఇప్పుడు హైద్రాబాద్ దూరదర్శన్‌లో ప్రతి సోమవారం

సాయంత్రం ఏడుగంటలకు రాదావాహికంగా ప్రసారమవుతున్న 'జ్యోతిర్మయి' తెలుగు టి.వి. సీరియల్‌లో హీరోయిన్‌గా నటిస్తోంది.

ఇంకా తమిళంలో, కన్నడం చిత్రాలలో నటించమని [illegible]వస్తున్నాయి. టి.వి. సీరియల్స్‌లో నటించాలని చాలా ఇష్టపడుతున్నట్లు తెలిపింది.

'తమిళనాడులో నాకు అభిమాన సంఘాలున్నాయి. నా అభిమానులలో ఎక్కువగా స్త్రీలు వుండడం నాకు ఎంతో ఆనందంగా వుంది' అని చెప్పింది సురేఖ. హిందీచిత్రాలలో నటించమని అడ్వాన్సులు కాని సమయం దొరకక వదులుకున్నామని అన్నారు.

శ్రీ ధరణి ఆర్ట్ ఫిలింస్ 'మాపల్లె'

నూతన నిర్మాణసంస్థ శ్రీ ధరణి ఆర్ట్స్‌ఫిలింస్ పతాకంపై కె. కృష్ణమూర్తి నిర్మిస్తున్న సంచలనాత్మక చిత్రానికి సర్వసిద్ధులు నాయక్ మరియు శ్రీ పాద దర్శకత్వంలో 'మాపల్లె' చిత్రానికి పన్నాహాలు చేస్తున్నారు.

ఈ చిత్రంలో భారీ తారాగణంలో పాటు నూతన నటీనటులను పరిచయం చేస్తున్నట్లు చిత్రనిర్మాత కృష్ణమూర్తి చెప్పారు. సహజ వాతావరణానికి అనుగుణంగా హైద్రాబాద్, మాచెల్ల పరిసర ప్రాంతాలలో షూటింగ్ జరుగుతుందని ఆయన అన్నారు.

గ్రామీణుల ఐకమత్యం, ప్రేమ, సెంటిమెంటు గ్రామీణ రాజకీయాల ఇతివృత్తంతో ఓ వైవిధ్యంగా వుండే ఈ సంచలనాత్మక చిత్రంలో ఎనిమిది పాటలుంటాయని చిత్రదర్శకులు నాయక్, శ్రీ పాద తెలిపారు.

జూన్ రెండవవారంలో మద్రాసులో పాటల రికార్డింగ్ జరుపుకొని త్వరలోనే షూటింగ్ ప్రారంభిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ చిత్రానికి కథ మాటలు, పాటలు- నాయక్, నిర్మాత కె. కృష్ణమూర్తి, స్క్రీన్‌ప్లే దర్శకత్వం- నాయక్ శ్రీపాద, సమర్పణ శ్రీపతి అమున.

'కన్నతల్లి కడుపుతీపి'

రష్మిమాలర్ట్ ప్రొడక్షన్స్ తొలి చిత్రం కన్నతల్లి కడుపుతీపి హైదరాబాద్‌లో తొలి షెడ్యూల్ పూర్తిచేసుకుంది, మద్రాసులో ఈ చిత్రంలోని 5 పాటలు రికార్డింగ్ జరుగుతాయి. తిరిగి మే 25 నుండి ఈ చిత్రం రెండవ షెడ్యూల్ హైదరాబాద్ అన్నపూర్ణా స్టూడియోలో జరుగుతుంది.

ఈచిత్రంలో త్యాగరాజు, మోడా, శకుంతల రామ్మోహనరావు మొదలైన వారు ప్రస్తుతం ఎన్నికైన తారాగణం. మరి కొందరు నూతన నటీనటులను పరిచయ చేయాలనుకుంటున్నట్లు ఈ చిత్ర నిర్మాతల్లో ఒకరైన బి.శ్యాంరావు చెప్పారు.

ఈ చిత్రానికి కథ జి. శ్యాంరావు, పాటలు పి. వి. సుధాకర్, అంజనేయులు మాటలు అంజనేయులు, సంగీతం బి. శంకర్ కెమెరా వెంకటేశ్వరరావు నిర్మాతలు జి. శ్యాంరావు, ఎస్. బి. ఖాన్, ఎం. వి. రాము, దర్శకుడు బి. యస్, రావు.

'స్పందన' టి.వి.సీరియల్

వీడియో చిత్ర నిర్మాణసంస్థ కె.యస్ యం. వీడియో ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మాతలు మహాలక్ష్మి, శాంతాదేవి సంయుక్తంగా త్రిమూర్తి టివీ సీరియల్స్ దర్శకులు అగస్త్యభట్టి దర్శకత్వంలో 'స్పందన' అనే టీ వీ సీరియల్ ప్రారంభం కానున్నది.

జూన్ మంత్ చివరగా 13వారాల సీరియల్ ప్రసారం అయ్యే ఈ 'స్పందన' టీవీ సీరియల్‌లో విజయ్, నారాయణ, అగస్త్యభట్ట, రవి, ప్రభాకర్, భవన రచయితలు మువ్వాచార్యులు.

మాటలు, దివ్యప్రభాకర్, సంగీతం రోహి, చేయగ మణి, కెమెరా-మీర్ ప్రాసెస్-బి, అన్నిరాజు, అసోసియేట్ డైరెక్టర్-కోనవెంకట్రావు, నిర్మాతలు! సుధాలక్ష్మి, శ్రీశాంతాదేవి. స్క్రీన్‌ప్లే, దర్శకత్వం - అగస్త్యభట్ట.

అందోలు మండలంలో అభివృద్ధి పనులు

జోగిపేట, మే 15:

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండాలని, గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి కావాలని ఆశించి తహసీల్ వ్యవస్థను రద్దుచేసి, మండలిక వ్యవస్థను ప్రవేశపెట్టిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఆశించి నట్లు మెదక్ జిల్లా అందోలు మండల ప్రజాపరిషత్ పరిధిలోని గ్రామాలలో ఇరవై అయిదు నెలల పాలన కాలంలో సుమారు 45 లక్షల రూపాయలకు పైగా అభివృద్ధి పనులు అమలు జరిగాయి. మరికొన్ని అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికపైన అమలు చేస్తున్నామని అందోలు మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పి. నారాయణ చెప్పారు.

ఎం. పి. పి. అధ్యక్ష పదవి చేపట్టిన 2 సంవత్సరాలు నిండిన సందర్భంగా జోగిపేటలో గల మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో ఏప్రిల్ 24 వ తేదీన విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా దేశం కోశాధికారి శ్రీ బి. లక్ష్మణ్ ప్రసాద్ అధ్యక్షత వహించారు. మండల దేశం అధ్యక్షుడు శ్రీ ఎస్. మల్లప్ప, తాలెల్మ సర్పంచ్ శ్రీ లింగన్న, మండల ప్రజాపరిషత్ వైస్ చైర్మన్ శ్రీ గౌతంరెడ్డి, సర్పంచులు, పార్టీ కార్యకర్తలు, మండల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్య కర్తలు శ్రీ పి. నారాయణను పూలతో ముంచెత్తారు.

ఏమేమి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారో వివరించవలసిందిగా ఆంధ్రపత్రిక విలేఖరి ప్రశ్నించగా రక్షిత నీటి పథకాలక్రింద అల్మాయిపేట, రాంసానిపల్లి, పోసానిపేట, నెరడిగుంట, తాలెల్మ, అక్కానపల్లి గ్రామాలలో ఒక్కొక్క పథకమునకు రెండున్నర లక్షల రూపాయలతో చేపట్టబడి వివిధ దశలలో ఉన్నాయని ఎం. పి. పి. అధ్యక్షుడు శ్రీ పి. నారాయణ సమాధానం చెప్పారు.

1989-90 సంవత్సరంలో చందంపేట, తాడ్‌మన్నూర్ గ్రామాలకు రక్షిత మంచినీటి పథకం క్రింద 5న్నర లక్షలతో చేపట్టబడినదని, కృషియల్ బ్యాలెన్సు క్రింద పోతిరెడ్డిపల్లి నుండి కొండరెడ్డిపల్లి వరకు మూడు కల్వర్టులు చేపట్టబడినవి.

ఒక్కొక్క పథకం 55 వేలతో మంజూరైనదని, 55 వేలతో యన్. యం. ఏ. జి. ఎస్., కళాశాల విద్యార్థులకై ఫర్నిచర్ కొరకు మంజూరు ఇవ్వనైనదని మండలాధ్యక్షుడు చెప్పారు. తాలెల్మ, మసానిపల్లి గ్రామాలలో 60 వేల చొప్పున గ్రామ పంచాయితీ భవనములు నిర్మించడానికి మంజూరు ఇచ్చామని, కంకరరోడ్డు వేయడానికి అల్మాయిపేటకు ఒక లక్షరూపాయలు, మసానిపల్లి, డాకూర్, సాదులాపూర్ గ్రామాలకు ఒక లక్ష రూపాయలు, పోతిరెడ్డిపల్లికి 70 వేలు, మనుసానిపల్లికి 70 వేలు, జిల్లా ప్రణాళిక నుండి అక్కానిపల్లివరకు 2.5 వేలు, డాకూర్‌నుండి కలియాగు వరకు 3 లక్షలు, కనుసానిపల్లికి 40 వేల రూపాయల చొప్పున మంజూరు చేశామని ఈ పనులు చురుకుగా సాగుతున్నాయని, పూర్తయితే రాకపోకలకు ఇబ్బంది ఉండదని శ్రీ పి. నారాయణ చెప్పారు.

జోగిపేట, అల్మాయిపేటలలో కమ్యూనిటీ హాల్స్ చేపట్టబడినవని, బలహీన వర్గముల గృహనిర్మాణ పథకం క్రింద రెండు సంవత్సరాలలో 212 ఇండ్లు చేపట్టామని, ఒక్కొక్క ఇంటికి 8 వేల రూపాయల చొప్పున మంజూరి చేయబడిన ఈ ఇండ్లు పూర్తి కావస్తున్నవని, ఇట్టి పథకమునకు ఇప్పటివరకు 16 లక్షల 96 వేల రూపాయలు ఖర్చు చేశామని మండలాధ్యక్షుడు అంటూ, తాలెల్మ గ్రామంలో 45, పోతురెడ్డిపల్లిలో 46, అందోలులో 45, అల్మాయిపేటలో 12, డాకూరులో 60, నెరడిగుంటలో 56, ఎర్రారంలో 45 చొప్పున ఇండ్లు నిర్మించామని ఆయన వివరించారు.

సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం క్రింద లాభోక్తులకు 1987-88, 1988-89 సంవత్సరాలకుగాను డాకూర్‌లో 38, పోతురెడ్డిపల్లిలో 25, తాడ్‌మన్నూర్‌లో 34, కొండరెడ్డి పల్లిలో 18, సాదులాపూర్‌లో 19, చింతకుంటలో 28, రాంసాని పల్లిలో 27, మనుసాని పల్లిలో 17, కిచ్చన్నపల్లిలో 7, ఎర్రారంలో 5, నెరడిగుంటలో 11 మందికి చొప్పున ఇట్టి పథకం క్రింద ఎలక్ట్రిక్ మోటార్లు, మేకలు, బండ్లు, ఎడ్లు ఇచ్చామని, మరో 150 వివిధ ప్రతిపాదనలు పంపామని శ్రీ పి. నారాయణ చెప్పారు.

కనుసానిపల్లి, శేరిమల్లారెడ్డిపల్లి, ఎర్రారం, తాలెల్మ, దానంపల్లి గ్రామాలలో పాఠశాల భవనములు చేపట్టామని, 1988-89 సంవత్సరమునకుగాను మండలం యొక్క పాఠశాల భవనముల ప్రతిపాదనలు పంపగా మంజూరు చేయబడినవి. ఈ సంవత్సరం అట్టి పనులు పూర్తిచేయబడునని ఎం. పి. పి. అధ్యక్షుడు తెలిపారు. 8 వ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా పోతురెడ్డిపల్లి, కొండారెడ్డిపల్లి గ్రామాలకు పాఠశాల భవనములు మంజూరయ్యాయని ఆయన చెప్పారు.

సామూహిక బావులు పథకం క్రింద 1987-88 సంవత్సరంలో 11 సామూహిక బావులు జీవన్‌ధార పథకం క్రింద చేపట్టబడి పూర్తి చేయబడినవని, 1988-89 సంవత్సరమునకు గాను అక్కానిపల్లి గ్రామంలో 4, రాంసానిపల్లిలో 4, హరిజనులకు మంజూరి ఇవ్వబడినది. గిరిజనులకు రాంసానిపల్లి గ్రామంలో 4 మంజూరి చేయబడినదని శ్రీ పి. నారాయణ చెప్పారు.

మహిళా శిశు సంక్షేమ పథకము క్రింద మనుసానిపల్లి, కనుసానిపల్లి గ్రామాలలో బాల్వాడి పాఠశాలలు ఏర్పాటు చేశామని, కుట్టు మిషన్ కేంద్రము డాకూరు అని, డాక్రా ప్రోగ్రాము క్రింద అందోలులో 20, రాంసానిపల్లిలో 20 లాభోక్తులకు మంజూరు ఇవ్వనైనదని, ఎన్. సి. కార్పొరేషన్ క్రింద అక్కానిపల్లిలో 32 మంది, రాంసానిపల్లిలో 4, కొడెకల్‌లో 2 చొప్పున లాభోక్తులను ఎంపిక చేశామని శ్రీ పి. నారాయణ చెప్పారు.

జనచైతన్య యాత్రలు నిర్వహించాలని పార్టీ అధిష్టానవర్గం నిర్ణయించింది. ఈ యాత్రలవల్ల లాభమేమిటని మరో విలేఖరి ప్రశ్నించగా, మా పార్టీకి చెందినవారే బహిష్కరింపబడి, వారంతటవారే బైటపడి పార్టీ అధిష్టానవర్గాన్ని దుయ్యబడు తున్నారు కనుక ఈ యాత్రలు తప్పనివరి అని శ్రీ పి. నారాయణ అన్నారు.

అందోలు మండల కర్షక పరిషత్ అధ్యక్షపదవికి చాలామంది పోటీ పడుతున్నారు. ఎవరికి వస్తుందని మరో విలేఖరి ప్రశ్నించగా, అధిష్టానవర్గం పార్టీ రాష్ట్రశాఖ ఎవరిని నియమిస్తుందో చెప్పలేమని శ్రీ పి. నారాయణ ఈ ప్రశ్నను దాటవేశారు. (కం)

ఆకాశంలో విహరించే గజరాజు

ఆగ్రా, మే 15:: బ్రహ్మాండమైన జెట్ విమానం గడ్డితో నిండిన విమానాశ్రయంలో దిగగానే ఆ విమానం పొట్ట చీల్చుకుని వర్ణనకు మీరిన అందంతో పైనికులు క్రిందికి దిగారు. వారు క్రిందకు దిగిన వెంటనే మరి కొందరు సైనికులు తీసుకువచ్చేందుకు ఆ విమానం తిరిగి ఆకాశంలోకి శీఘ్రపోతుంది.

ప్రపంచంలో ఏ వైమానిక దళానికైనా గర్వకారణమైన బ్రహ్మాండమైన జెట్ విమానం "గజరాజు"గా పేరు మార్చుకున్న ఐ. యల్-76 విమానమే. ఈ విమానం ఆకాశాన్ని చూస్తే "గజరాజు" అనే పేరు సార్థకమయిందనిపిస్తుంది. అయితే నిజమైన గజరాజుకు రెక్కలు ఉండవు. ఆకాశంలోకి ఎగరలేదు.

నాలుగు సంవత్సరాల క్రితం భారత వైమానిక దళంలోకి ఈ విమానం ప్రవేశించింది. శ్రీలంక, నార్వేలకు, అల్బీరియా దేశాలకు సమయంలో నిర్విరామంగా పనిచేసే అవకాశం తగిన ప్రతిఫలాన్నిస్తుంది.

నరుకులను, సైన్యాలను చేరవేసేందుకు వుద్దేశించిన విమానాన్ని సోవియట్ యూనియన్‌లో తయారు చేసింది. బరువులు మోయటం, నేగలోను, ఎత్తు ఎగిరటంలోను ఈ విమానం ఒక రికార్డులను సృష్టించింది.

ఐ.యల్. 76 విమానాలు ప్రవేశించటంతో భారత వైమానిక దళంయొక్క సైన్యాలను, సరుకులను చేరవేయగల శక్తి పెరిగింది. అత్యధికంగా ఆసియాలో శక్తివంతమైన స్థాయికి భారత్ చేరుకున్నది. "గజరాజు శక్తి అద్భుతం. దాని శక్తి అన్ని విధాలుగా రుజువయింది" అని ఎయిర్ కమాడోర్ యన్. పి.యస్. కర్మ అన్నారు.

దాదాపు 90 టన్నుల బరువుండే గజరాజు 200 మంది సైనికులను లక్కిపూరగా చేరవేయగలుగుతుంది. ఆ విధంగా చేరవేసిన సైనికులు క్షణాలలోనే దిగివెంటనే అవసరమైన ఆయుధాలను కూడా వున్నాయి.

కార్మికోద్యమాల అణచివేతకు ప్రయత్నాలు

మిర్యాలగూడ, మే 15:

దేశంలో కార్మికోద్యమాలను అణచి వేసేందుకు రాజీవ్‌గాంధీ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని, ఆ ప్రయత్నాలను త్రిప్పికొట్టాలని, రాష్ట్ర సి. ఐ. టి. యు. అధ్యక్షుడు శ్రీ సర్వా సత్యనారాయణ అన్నాడు. ఈనెల 1న మేడే ఉత్సవాల సందర్భంగా స్థానిక యన్. యస్. పి. క్యాంపుఆవరణలో జరగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ కార్మికులపై ఆంక్షలు విధిస్తూ వారి హక్కులు హరించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. కష్ట జీవులను అండగా ఉండే పార్టీలు అధికారంలోని వచ్చే మంచిరోజులు వచ్చాయని ఇక కష్ట జీవుల రాజ్యం రాగలదని ఇంకా కార్మికులు చేయాత నివ్వాలని ఆయన కోరాడు. వైతాంగ పోరాటానికి కర్షకులు, కార్మికులు ఐక్యంగా పోరాడితే లక్ష్యాన్ని సాధించగలమని ఆయన అన్నాడు.

దేశంలో కార్మిక వ్యతిరేక విధానాలను ప్రభుత్వం అవలంబించటంవల్ల 1,50,000 పరిశ్రమలు మూతపడియున్నాయని, మన రాష్ట్రంలో 13,000 పరిశ్రమలు మూతబడి ఉండాయని ఆయన అన్నాడు మూతపడిన పరిశ్రమలు తెరపించేందుకు ఉద్యమాలు కొనసాగిస్తున్నామని వాటిని తీవ్రతరం చేయాలని ఆయన కోరాడు.

నల్లగొండజిల్లా కాంగ్రెసు గుండాలు కార్మిక, కర్షక నాయకులపై దాడి జరిపి హత్య మార్చి కార్మికోద్యమాన్ని అణచి వేయలేరని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీ అనంతరామశర్మ, స్థానిక శాసన సభ్యుడు శ్రీ ఎ. లక్ష్మీనారాయణ తదితరులు ప్రసంగించారు. అనంతరం ఆంధ్ర ప్రజా నాట్యమండలి వారి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత సి. ఐ. టి. యు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీ జె. రంగారెడ్డి స్వాగతం పలికాడు.

పోరుగున ప్రజాస్వామం ఎర్రాడ్‌కు ప్రాణ సంకటం

న్యూయార్క్, మే 15:: పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్యం పేర్కొనినప్పటి నుండి తన దేశంలో అధ్యక్షుడు శ్రీ ఎర్షాద్ హింసా కాండ పెచ్చుపెరిగిందని బంగ్లాదేశ్ ప్రతిపక్ష నాయకురాలు షేక్ హసీనా ఆరోపించారు.

నియంతలు దొంగలవంటి వారని, ప్రజాస్వామ్యపు విత్తు ఎక్కడ మొలకెత్తినా వారు సహించలేరని ఆమె విమర్శించారు. అమెరికాలో వివిధ రాజకీయ నాయకులను కలుసుకోనేటందుకు 10 రోజుల ఆమె ఇక్కడ గడిపారు. తమదేశంలో ప్రజాస్వామ్యపునరుద్ధరణ జరగాలంటూ హసీనా ప్రచారం చేస్తున్నారు.

బంగ్లాదేశ్‌లో జరుగుతున్న 'నియంతృత్వ పాలన'ను వివిధ దేశాల దృష్టికి తీసుకురావడానికి ఆమె వివిధ పాశ్చాత్య దేశాల్లో పర్యటిస్తున్నారు.

రజనీష్‌పై విషప్రయోగం!

పూనే, మే 15:: అమెరికా ప్రభుత్వం తమను అనాదే చంపివేసేవుంటే ఎంతో బాగుండేదని రజనీష్ అన్నారని, ఆయన వ్యక్తిగత వైద్యుడు స్వామి ప్రేమ అమ్రితో తెలిపాడు.

ఇంతకు ముందు మూడేళ్ళ క్రితం అమెరికా ప్రభుత్వం శ్రీ రజనీష్‌కి ఫాలియంఅనేవిషాన్నిచ్చినట్లు శ్రీఅమ్రితో అతనితో పంచాడు. ఆయితే ఇప్పుడు శ్రీ రజనీష్ ఏమి తలనొప్పితో పతమతమవుతున్నారని అమ్రితో చెప్పాడు. రజనీష్ కంటి చూపు, శారీరక, మానసిక స్పందనలు కూడా దెబ్బతిన్నాయని అమ్రితో అన్నాడు. ఆయన సరిగా నిద్రకూడా పోలేకపోతున్నారని అమ్రితో వివరించాడు.

అమెరికాకి చెందిన డాన్‌బారీఅనే వైద్యుడు శ్రీ రజనీష్ మూత్ర, రక్తపు పరీక్షలు జరిపి అతనిపై ఫాలియం వాడి 'స్లోపాయిజనింగ్' చేశారని చెప్పారని అమ్రితో వివరించాడు.

ఈ కారణం చేత రజనీష్ మామూలుగా చేసే ప్రసంగాలు చేయలేకపోతున్నారని ఆయన చెప్పాడు.

ఫాలియంతోపాటు తక్కువపాళ్లలో అణుధార్మిక పదార్థాలను కూడా రజనీష్‌శరీరంలోకిప్రయోగించి ఉండవచ్చని వైద్యులు అనుమానిస్తున్నట్లు అమ్రితో పేర్కొన్నారు.

గొంతు బాగున్నప్పుడే నిష్క్రమిస్తా: బాలు

కావలి, మే 15: (సమవార్త) : గాయకుడిగామంచిఉచ్చల స్థితిలో ఉన్నప్పుడే సినిమా రంగంనుండి గాయకుడిగా విరమించుకోవాలనిఆకాంక్షిస్తున్నట్లుప్రముఖ నేపథ్య చిత్ర గాయకుడు శ్రీ ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు

కావలి కళాదాసు కళాపీఠం సమితి రజతోత్సవాలను పురస్కరించుకొని తన సుసన్నాహంచినసందర్భంగాప్రసంగిస్తూ ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం పై విధంగా అన్నారు రోజుకు 18 గంటలకు పైగా పనిచేస్తూ తానుఅలిసిపోయానని, భార్యా పిల్లలతో 'అంతేక [illegible] కాను ఉన్నాను అనుకు ఆవేదన వ్యక్తం చేశారు.

అయితే గాయకునిగా వెదొలగాలని భావిస్తున్నప్పటికీ సినిమా రంగంనుండి వెదొలగే ప్రసక్తి లేదని 'బాలు' స్పష్టం చేశారు. దర్శకత్వం, ఎడిటింగ్, ఫొటోగ్రఫీ వంటి కళలను నేర్చుకోవాలని ఉవ్విళ్లూరుతున్నదనిఆయనపేర్కొన్నారు.

ప్రతిభగల ఎందరో గాయకులు అవకాశాలులేకదుర్భరపరిస్థితి ఎదుర్కొంటున్నారని కొందరు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంగీతమే తన మాతృభాషగా భావించి తనకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం వల్లనే ప్రజల మనస్సులో తాను ఒక స్థానం సంపాదించుకున్నట్లు 'బాలు' చెప్పారు.

ఈ సభకు ప్రఖ్యాత సినీ దర్శకుడు, రచయిత శ్రీ జంధ్యాల అధ్యక్షత వహించారు. బాలు గానపటిమను ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రశంసించారు. మహమ్మదరఫీ, ముఖేష్, కిషోర్ కుమార్‌లగళాన్ని ఒకేస్వరంలో పలికించగల నేర్పు ఎస్.పి.కి ఉన్నట్లు జంధ్యాల అన్నారు.



వీడవ తరగతి రీఎగ్జామినేషన్

అనంతపురం, మే 15:

గత ఏప్రిల్‌లో జరిగిన 7వతరగతి కామన్ పరీక్షలలో ఫెయిలయిన వారికి, సరైన కారణాలు ఉండి పరీక్షలకు హాజరు కాలేకపోయిన వారికి తిరిగి జూన్ 15నుండి 21వరకు రీ ఎగ్జామినేషన్స్ నిర్వహిస్తున్నామని అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ పాపన్న తెలిపారు. అభ్యర్థులు పరీక్షకు ముందుగా సహా ప్రతిమ దరఖాస్తులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జూన్2 లోగా అందచేయాలని, ప్రధానోపాధ్యాయులు వసూలు చేసిన డబ్బులను ప్రభుత్వ ఖజానాలో 3వతేదీలోగా జమ చేయాలని అధికారి ప్రకటించారు. (వి)

భువనగిరి నుండి ఎన్. టి. ఆర్. పోటి?

మిర్యాలగూడ, మే 15:

రాష్ట్ర ఎన్నికల్లో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు నల్గొండ జిల్లా భువనగిరి శాసనసభ నియోజకవర్గం నుండి పోటి చేస్తారని విశ్వసనీయంగా తెలిసింది. ఈ నియోజకవర్గం నుండి పోటి చేస్తే శ్రీ రామారావు గెలుపు తథ్యమని జిల్లా లోని పార్టీ అగ్రనాయకులు అయనకు ఒక నివేదిక ఇవ్వగా అయన అంగీకరించినట్లు తెలిసింది.

అయితే ఈ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రస్తుత పోంపుంత్రి శ్రీ వి. నారాయణరెడ్డి పార్టీ అభ్యర్థిగా పార్లమెంటు నల్గొండ నుండి పోటి చేయవచ్చునని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

హిందూపురం మున్సిపాలిటీ కమిటీలు

హిందూపురం, మే 15:

హిందూపురం మున్సిపాలిటీ ప్యానల్ కమిటీలను అత్యవసర సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కమిటీల వివరాలను మున్సిపల్ చైర్మన్ శ్రీ బి. యస్. విద్యాసాగర్ తెలిపారు. మున్సిపల్ హైస్కూళ్ళ ప్రధానోపాధ్యాయుల నియామక కమిటీ సభ్యులుగా హెచ్ గంగాధరయ్య, కె. వెంకటప్ప, టి. మురళీధర్, పి. ఎస్. వెంకటరమణప్ప, కె.గంగప్ప, ఎన్నికయ్యారు. కంట్రాక్టు కమిటీ సభ్యులుగా శ్రీలక్ష్మి నారాయణ, జి., కె. బ్రాహ్మయప్ప, కె. గంగప్ప, జి, చిన్నపరసింహప్ప, ఎస్. ఎల్. గంగయ్యలను ఎన్నుకొన్నారు.

ఇతర ఉద్యోగుల నియామక కమిటీ సభ్యులుగా [illegible] ఎస్. యస్. యూసఫ్‌ఖాన్ బి. యస్. శ్రీరాములు బి, నరసింహమూర్తులు ఎన్నికయ్యారు. మొత్తం మూడు కమిటీల సభ్యులు తెలుగుదేశం పార్టీ వారే.

ఎర్ర చందనం స్మగ్లర్ అరెస్ట్

ఉద్వేల్, మే 15:

గత కొన్నేళ్ళుగా పోలుమామిళ్ళ రేంజ్‌లో విరివిగా ఎర్ర చందనం అక్రమ రవాణా చేస్తూ అరికాడుల కళ్ళు గప్పి తిరుగుతున్న నిద్దవటం వాస్తవ్యుడు అక్బర్‌ను పోలు మామిళ్ళ ఫారెస్ట్ రేంజరు శ్రీ కె. నరసింహారెడ్డి పట్టుకొని అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరచగా, జడ్జి అ ముద్దాయిని రిమాండ్‌కు పంపారు. గత రం లో ఈ ముద్దాయి రెండుసార్లు అరెస్టు అయినా, అధికారులను లోబరచుకొని దొంగ పాస్‌లను సృష్టించి శిక్ష తప్పించుకొని తిరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. (కం)

ఉ. 7.00 ఉదయం ప్రసారాలు
మ.12.45, 4.00 ఉన్నత విద్యా కార్యక్రమాలు
1.45 మధ్యాహ్నం కార్యక్రమాలు
సా. 5.35 పిన్నకోటయ్యరాజుగారి ధారవారిణిచే "కవితలు"–హరికథ
6.00 ఆరోగ్యం–పౌష్టికాహారం
6.45 వ్యవసాయ రాడుల కార్యక్రమం
7.00 పరమానందయ్య శిష్యులు
7.30 వార్తలు
7.45 చిత్రం యుద్ధం – నాటకం
8.10 ఎందాయితిరాడ్ సవరణ బిల్లు విశేషాలు

జాతీయ కార్యక్రమాలు

8.40 సమాచార్
9.00 జీవనరేఖ – సీరియల్
9.30 అంధ్రంలో వార్తలు
9.50 ప్రత్యేకకార్యక్రమం
10.00 అక్షరాస్యతపై ప్రత్యేక కార్యక్రమం
10.40 లాస్ట్ ఎంపైర్–ఇంగ్లీష్ సీరియల్

కోతిపోతి ఎక్రమ్ వ్యాపార అంగళ్ళను నగర మునిసిపల్ కార్పొరేషన్ వారు తొలగిస్తున్న దృశ్యం.

పెట్రోకెమికల్స్‌కు రెండువేలఎకరాలు

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాద్, మే 15:

రాష్ట్రంలో పిఆపట్నంలో నెలకొల్పనున్న పెట్రోకెమికల్స్ సముదాయానికి రాష్ట్రప్రభుత్వం 2వేల ఎకరాల భూమిని సేకరిస్తున్నదని పట్టణాభివృద్ధి శాఖామంత్రి శ్రీ వి.విద్యాసాగర్ తెలిపారు.

ప్లాస్టిక్ ఇండియా 90 దృశ్య శ్రవణ ప్రదర్శన సందర్భంగా శనివారంనాడు నిర్వహించిన సమావేశానికి మంత్రి శ్రీ విద్యాసాగర్ అధ్యక్షత వహిస్తూ పై విధంగా తెలిపారు.

ఈ పెట్రోకెమికల్స్ సముదాయానికి అవసరమైన ప్రాథమిక సౌకర్యాలను కల్పించడానికి, పర్యవేక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక సీ ఇ ఓ ర్ ఇన్‌చార్జ్ అధికారిని నియమించినట్లు ఆయన తెలిపారు.

ఈ పెట్రోకెమికల్స్ సముదాయం నెలకొల్పడం వల్ల రాష్ట్రం పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వం విగ్రహయోగ్యమైన సాలు సుంకరద్దు చేయడం వల్ల సాంకేతిక పరిజ్ఞానం దిగుమతి అవకాశాలు మెరుగైనాయని దీనివల్ల ప్లాస్టిక్ పరిశ్రమ అభివృద్ధి చెందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆయన అన్నారు.

ఢిల్లీలో వచ్చే సంవత్సరం మార్చి 1 నుంచి 7వ తేదీవరకు జరిగే ప్లాస్టిక్ ఇండియా 90 ప్రదర్శనకు దేశంలో 250 నుండి 300 ప్లాస్టిక్ ఉత్పత్తి సంస్థలు హాజరవుతాయని ప్లాస్టిక్ పాండేషన్ డైరెక్టర్ శ్రీ కె. ఆర్. షా తెలిపారు.

లారీ, మోపెడ్ ఢీ ఒకరి మరణం

అనంతపురం మే 15:

అనంతపురం నుండి కళ్యాణదుర్గం వెళ్తున్న లారీ అక్కంపల్లి నుండి అనంతపురంకు మోపెడ్‌పై వస్తున్న మెర్రిస్వామి సుబ్బయ్య అనే వ్యక్తిని ఢీ కొనగా సుబ్బయ్య అక్కడికక్కడే మరణించినట్లు స్థానిక డి.ఎస్.పి శ్రీ సుబ్బారావు తెలిపారు. కేసును ఆయన దర్యాప్తు జరుపుతున్నారు. (వి)

జనతాదళ్ తరాజు హెగ్డేవైపు మొగ్గు

బెంగుళూరు, మే15

నూతనంగా ఎన్నికైన జనతాదళ్ కార్య నిర్వాహక సభ్యుల్లో హెగ్డే భక్తులే అధికంగా ఉండటంతో పార్టీ మీద ఎవరి పట్లు ప్రబలంగా ఉన్నారో తూచాలుగా తెలుస్తోంది.

క్రొత్తగా సెక్రటరీ - జనరల్ పదవికి ఎన్నికైన శ్రీ సిద్దరామయ్య హెగ్డే అనుయాయి కాకపోవడానికి వ్యతిరేకి మాత్రం కాదు. సీనియర్ ఉపాధ్యక్షుడు శ్రీ చంద్రగౌడ్, కోశాధికారిగా పంపు చేర్మన్ శ్రీప్రకాష్, ప్రధాన కార్యదర్శి శ్రీ రఘుపతి భట్టరూ హెగ్డే భక్త బృందం లోనివారే కావడం విశేషం.

ఒకవేళ శ్రీ సిద్దరామయ్య నుండి ఆలోచనలైనా ఉంటే అందుకు పోవచ్చు.

విజ్ఞగురూ సమానార్థకమూ శ్రీ చంద్రగౌడ ఉండనే ఉన్నాడు. కాగా ఈ నూతన కార్యవర్గం విశేషించి పెనుకలబడిన జాతులకు ప్రాతినిధ్యం వహిస్తోంది. రాబోయే ఎన్నికల్లో పార్టీకిది బహుదా ఉపయుక్తం కాగలదు. కాగా (ఆసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికకు వలుబందించి ఇంకా వరకూ ఒక నిర్దిష్టమైన అభిప్రాయం జరగలేదని తెలుస్తోంది.

ఇహపోతే, ఈ క్రొత్తవాళ్ళలో అతిముఖ్యంగా [illegible] శ్రీ ప్రకాష్‌హెగ్డేకు పెట్టనికోట. జనతాదళ్‌లో శ్రీ హెగ్డేకు ఇక తిప్పగులేక పోవచ్చు.

చైనాకు గోర్బచేవ్ పిలుపు

(1వ పేజీ తరువాయి)

చేరుకున్న శ్రీ గోర్బచేవ్, రైసా గోర్బచేవ్, విదేశాంగమంత్రి ఎడ్వర్డ్ షెవర్డ్‌నాజ్లేలకు చైనా అధ్యక్షుడు యాంగ్‌షాంగ్‌కున్ చిరునవ్వుతో స్వాగతం పలికారు. గోర్బచేవ్ తుపాకీ వందనం స్వీకరించిన తరువాత బయలుదేరిన గోర్బచేవ్‌కు బీజింగ్ రోడ్డు కిరువైపుల నుండి ప్రజలు స్వాగతం పలికారు. కాని రోడ్డుపక్కన లారీలు తీరిన ప్రజలు వాహనాలకు అడ్డుపడడంతో గోర్బచేవ్‌ను వేరొక మార్గంద్వారా అతిథి గృహానికి తీసుకువెళ్లవలసి వచ్చింది. గోర్బచేవ్ సోమవారం సాయంత్రం టినాన్‌మెన్ స్క్వేర్‌లోని గ్రేట్ హాల్‌లో యాంగ్ షాంగ్‌కున్ ఏర్పాటుచేసిన విందు భోజనానికి హాజరవుతున్నారు.

కాని, 1959 తర్వాత మొదటిసారి జరుగుతున్న చైనా రష్యాల సమావేశం విద్యార్థుల ఆందోళన మరుగున పడిందని పరిశీలకులు అంటున్నారు.

గోర్బచేవ్‌తో జరిపే చర్చల్లో కంబోడియా సమస్య పరిష్కారానికై యత్నాలు సహాయంకోసం రష్యాపై చైనా వత్తిడి తీసుకువస్తుందని చైనా అధికారులు తెలిపారు.

ఈ సమావేశానికి రష్యా, చైనాలతో సహా విదేశాలనుండి వచ్చిన వెయ్యి మంది జర్నలిస్టులు హాజరవుతున్నారు.

గోర్బచేవ్ మంగళవారంనాడు 84 ఏళ్ల డెంగ్ క్సియావెంగ్‌తో జరుపుతున్న సమావేశానికి అందరూ ప్రాముఖ్యతనిస్తున్నారు. చైనాలో ఆర్థిక సంస్కరణలకు మార్గదర్శి అయిన డెంగ్ క్సియావెంగ్, గోర్బచేవ్ పర్యటన అనంతరం తన అధికారవదవినుండి నిష్క్రమించవచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతం క్సియావెంగ్ సెంట్రల్ మిలటరీ కమిషన్ అధ్యక్షుడిగా ఉన్నారు.

రష్యా చైనాలమధ్య వివాదంగా ఉన్న సరిహద్దు సైనికులను కూడా మంగోలియా నుండి రష్యా నేటినుంచి విరమించుకుంటున్నది.

లారీఢీకొని సైకిలిస్టు మృతి

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాద్, మే 15 :

మీర్‌పేట్ ప్రాంతంలో వేగంగా వస్తున్న లారీ ఎపిఎస్‌టి 9600 గుద్దుకొనడంతో సైకిలిస్టు(35)ను తీవ్రగాయాలతో అ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటన ఆదివారంరాత్రి జరిగింది.

లారీ డ్రైవర్ రాములును పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు పంపారు. మీర్‌పేట్ పోలీసు సబ్–ఇన్స్‌పెక్టర్ శ్రీ మహ్మద్‌యూసుఫ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'పట్టు'లో అనంతపురం ఫస్ట్

పుంగనూరు, మే 15:

చిత్తూరు జిల్లా లో జి.ఆర్.డిపి పథకం క్రింద 1989–90 సంవత్సరానికి 670 మల్బరీ రైతులకు రు. 19.45 లక్షల రాయితీ ఇవ్వనున్నట్లు పట్టుపరిశ్రమ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ సాంబశివరావు విలేకరులతో సమావేశంలో తెలిపారు. ఎస్.సి యాక్షన్ ప్లాన్ క్రింద నాలుగు సంవత్సరాలలో 2065 మంది రైతులకు 118లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేసామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పట్టుపరిశ్రమ అభివృద్ధిలో ప్రథమ స్థానంలో అనంతపురం జిల్లా, ద్వితీయ స్థానంలో చిత్తూరు జిల్లా ఉంనాయి. పట్టుగూళ్ళ వ్యాపారం వల్ల ప్రభుత్వానికి 17లక్షల మార్కెట్ ఫీజు సమాలు అయ్యిందని, 78లక్షల రూపాయం పట్టుగూళ్ళ వ్యాపారం జరిగిందని ఆయన తెలిపారు.

విజయవాడ జింఖానక్లబ్ స్విమ్మింగ్‌పూల్‌లో జరుగుతున్న జిల్లా ఈతపోటీల దృశ్యం.

హోటల్ మేనేజ్‌మెంట్ సంస్థకు భూమి

హైదరాబాద్, మే 15:

హైదరాబాద్‌లో రూ 1.6 కోట్ల ఖర్చుతో హోటల్‌మేనేజ్‌మెంట్, కేటరింగ్ సంస్థ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం 3 ఎకరాల భూమిని ఉచితంగా లభింపజేస్తుందని ముఖ్యమంత్రి శ్రీఎన్.టి.రామారావు ఆదివారంనాడు ఇక్కడ తెలియజేశారు. ఈ సంస్థ ఏర్పాటుకోసం భారతప్రభుత్వం ఇప్పటికే రూ 50 లక్షలు విడుదల చేసింది. భారతప్రభుత్వ పర్యాటకశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ టి. కె. గోస్వామి ఏప్రిల్ 30వ తేదీన ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో కలుసుకున్నప్పుడు ఈ విషయం వెల్లడించారు.

దేశంలోని వివిధ ప్రాంతాల నుండి విదేశాల నుండి రాష్ట్రానికి పర్యాటకులను ఆకర్షించడం కోసం తద్వారా హైదరాబాద్‌ను ప్రధాన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి వివిధ ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్నదని ముఖ్యమంత్రి వివరించారు. తిరుపతి, విశాఖపట్నం, విజయవాడ, విమానాశ్రయాలలో పెద్ద విమానాలు దిగడానికి వీలుగా రాడి విస్తరణ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని అన్నారు. హుస్సేన్‌సాగర్ వద్ద రూ 100 కోట్ల ఖర్చుతో నెలకొల్పుతున్న బుద్ధపూర్ణిమ పర్యాటక వికాసకేంద్రం, విశాఖపట్నం–ఫిల్లీరోడ్డు వెడల్పు చేయడం ఈనెలగా చేస్తున్న ప్రయత్నాలని అన్నారు. విశాఖపట్నం–ఫిల్లీ సముద్రతీరాన పర్యాటక కేంద్రాలను భారత ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయ ఇంజినీరింగ్ కేంద్రాన్ని అభివృద్ధి పరచాలనిముఖ్యమంత్రిని కోరారు.

హోటల్ మేనేజ్‌మెంటు సంస్థ ప్రతి సంవత్సరం 850 మంది విద్యార్థులకు శిక్షణనిస్తుందని, గృహిణులకు హోటల్ మేనేజ్‌మెంటులో కోర్సులను ఏర్పాటు చేస్తుందని శ్రీటి.కె.గోస్వామి వివరించారు. రాష్ట్రంలోని యువకులకు ఈ శిక్షణ వల్ల ఉపాధి అవకాశాలు పెద్దగుతాయని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి అధ్యక్షుడుడాక్టర్ పి.అల్లాడి రాజకుమార్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీసంకట్ ద్వివేది సమావేశానికి హాజరైనారు.

ఇబ్రహీంపట్నం మండల సమావేశంలో రభస

హైదరాబాద్, మే 15:

ఇబ్రహీంపట్నం మండల సర్వసభ్య సమావేశం కాంగ్రెస్, తెలుగు దేశం సభ్యుల తీవ్ర వాదోపవాదాల మధ్య కొనసాగుతున్నదని శ్రీజె. సత్యనారాయణ వాయిదా వేశారు.

మండల సమావేశం ప్రారంభ సమయానికి మండల అధ్యక్షుడు ఉపాధ్యక్షులు ఎవరు రాకపోవడంతో హాజరైన కాంగ్రెస్ సర్పంచులు పంగళ్ళపల్లి సర్పంచు శ్రీలక్ష్మిపతి అధ్యక్షతలో సమావేశమై ఆదిబట్ల సర్పంచు శ్రీ చంద్రశేఖర్‌గౌడ్‌ను సమావేశానికి అధ్యక్షత వహించాల్సిందిగా కోరగా దానికి శ్రీచంద్రశేఖర్‌రెడ్డి అంగీకరించి సమావేశానికి అధ్యక్షత వహించి సమావేశాన్ని జరిపుతుండగా అప్పుడేవచ్చిన కాసనసభ్యుడు శ్రీసత్యనారాయణ మండల అధ్యక్షుడు సత్యనారాయణ ఆగ్రహానికి వ్యక్తం చేస్తూ తాము ప్రజల అవసరాలదృష్ట్యా వెళ్ళమని–దీనిని కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా తమను అణచుపాలు చేయడానికి సమావేశాన్ని జరిపిస్తున్నారని ఆరోపించారు.

దీనికి పంగళపల్లి సర్పంచు శ్రీ లక్ష్మిపతి మాట్లాడుతూ సమావేశాన్ని తాము నిర్వహించడం ప్రకారం నిర్వహిస్తున్నామని తెలిపారు.

కేర్‌గాడ్ సర్పంచు శ్రీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ తాము తమ స్వంత అవసరాల దృష్ట్యా వెళ్ళలేదని నష్టపోయిన రైతులను సందర్శించడానికి వెళ్ళమని మీటింగ్ ప్రారంభించిన కాంగ్రెస్ సర్పంచులపై విరుచుకుపడ్డారు.

ఏదివైనప్పటి తీవ్ర వాదోపవాదాలు మధ్యన సభను వాయిదా వేశారు. ఈసమావేశానికి కాంగ్రెస్ సర్పంచులందరూ హాజరయ్యారు.

అడ్మిన్ ట్రిబ్యునల్

కేంద్ర అడ్మిని ట్రిబునల్ హైదరాబాద్, విభాగం 1986 జూన్ 30న పని ప్రారంభించింది.

శ్రీ డి. సూర్యారావు (జ్యూడి) శ్రీ డి. కె. చక్రపాణి (అడ్మి) శ్రీ నరసింహమూర్తి (జ్యూడి) పదవీబాధ్యతలు స్వీకరించారు. ఈ నెల 30 నుండి రెండు కోర్టులు పనిచేస్తాయి.

బి. జె. వై. ఎం. జైల్ భరో

రంగారెడ్డిజిల్లా బి. జె. వై. ఎం. జిల్లా ఉపాధి కల్పన కేంద్రంవద్ద ఈ నెల 5న నిరుద్యోగ యువజనులకు నెలకు రూ. 300 భృతి యివ్వాలని కోరుతూ నినాదాలు గావించారు. 150 మంది కార్యకర్తలు వాయకులను పంజాగుట్ట పోలీసులు అరెస్టు చేశారు. ప్రదర్శనలకు శ్రీ వి. సుధాకరశర్మ శ్రీ ఎం. దారిలింగం శ్రీ బి. బాబురెడ్డి ప్రభృతులు నాయకత్వం వహించారు.

విద్యుత్ చార్జీలపెంపుదల వాయిదా వేయాలి

1987 జూలైలో విద్యుత్ కార్డీలు పెంచారు. మూడేండ్ల కొకసారి పెంచవచ్చని ఎ. పి. వాణిజ్య పరిశ్రమల సమాఖ్య సూచిస్తు వచ్చింది. కాని వచ్చే జూలై నుండి 15శాతం పెంచడం పుత్తడ్డ్య చేయడం పలవ పరిశ్రమలు దెబ్బతినే సూచన పుందని కనుక ఈసారిచ్చింపు వాయిదా వేయాలని శ్రీ పి. హెచ్. వెంకటేశ్వర్ రావు విద్యుత్మండలిని కోరారు.

హిందూ అడ్వొకేట్ల సమావేశ

అ. ధ. హిందూ న్యాయవాదుల సమాఖ్య సమావేశం ఈ నెల 6న శ్రీ ప్రేంకుమార్ మోహగాల్ అధ్యక్షతన జరిగింది. అ. ధ. న్యాయవాదుల సమావేశాలకు స్థలం లేకుండా నిర్మించాలని తీర్మానించడానికి సంఘం బి. ఎ. వై. ఎం. ఆధ్వర్యంలో ప్రాథమిక సర్వేల అనంతరం సమావేశం 13తేదీకి వాయిదా వేశారు.

ఖాయిలాపడ్డ సంస్థలకు ఎక్స్‌గ్రేషియా

న్యూఢిల్లీ, మే 15

ఖాయిలాపడ్డ పరిశ్రమలను ఆదుకొనేందుకు ప్రభుత్వం ఒక ఎక్స్‌గ్రేషియా పథకాన్ని ప్రవేశ పెట్టింది. ఈ పథకం బలహీనమైన సంస్థలకు బి.ఐ.ఎఫ్.ఆర్.ఐ. బి.డి.బి.ఐ ద్వారా సంస్థ విస్తరణకు ఆధునీకరణకు లేదా పునరావాసానికి వాటి ఎక్స్‌గ్రేషియా చెల్లింపులలో కొంత భాగాన్ని సమకూరుస్తుందని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ ఎత్వర్తోఫిషిరియో భారత పారిశ్రామిక ఆర్థిక సంస్థ శనివారం నాడు న్యూఢిల్లీలో వ్యవస్థీకరించిన ఎక్షిణ ప్రాంతీయ క్లబ్బుల సమావేశంలో పారిశ్రామిక కౌన్సెలింగ్‌ను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో పేర్కొన్నారు. పరిశ్రమలు తమ ఎగుమతులను పెంపొందించేందుకు సహకారాన్ని అందించవలసిందిగా ఆయన బ.ఎఫ.ఆర.ఐ.డి.బి.ఐలను కోరాడు.

తిరుమల సందర్శన

తిరుమల, మే 15 :

ఎస్యూరెన్స్ కమిటీ చేర్మన్ శ్రీ కె. ప్రభాకరరావు కమిటీ సభ్యులతో మే 13న తిరుమలను సందర్శించారు. దర్శన ప్రచార పరిషత్, హాతనంగా నిర్మాణమైన ఆర్.టి.సి బస్‌లను ఆయన సందర్శించి వేదస్థాన ఇ.ఓ.కు వివరాలు తెలియజేశారు. లడ్డు రయోలేరో నాణ్యత మెరుగుపరచడంపై ఆయన సలహాలిచ్చారు. దర్శన ప్రచార పరిషత్ గురించి విస్తృతంగా ప్రచారం కావలసిందిగా ఆయన కోరారు. ప్రభుత్వం ఆదేశించిన పనులు త్వరలో పూర్తిచేయగలమని ఇ.ఓ. తెలిపారు. ప్రసాదాలు తయారు చేయవలసిందిగా ఆయన కోరారు. గణపతి, కృష్ణ ప్రసాదాలకు అయ్యే ఖర్చు పాలరోజుకు 700 నుండి 2.3 లేం రూపాయలకు పెంచవలసిందిగా ఆయన సంప్రతించారు. (కం)

వేదింపు భర్త అరెస్ట్

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాద్, మే 15

ఎట్లలకోసం, బంగారంకోసం, అదనపు కట్నం కట్టుకున్న 'అలిని' కాపరానికి(18)రోజా చితకొట్టడమూ,హింసలు మీద బాధలుపెట్టే కాపీస్టుకుట్ట పెంకుడుకను మారేటిపల్లి పోలీసులు అరెస్టు చేశారు.

పోలీసులు అందించిన వివరాల ప్రకారం విశాఖపట్నానికి చెందిన జానికమ్మను ఏడాది క్రితం మారెటిపల్లికి చెందిన ఉప్పరి పని చేసుకునే దేవింపే వెంకటేశ్‌కు ఇచ్చి పెళ్లి చేశారు.

పెళ్లి సమయంలో అనుకున్న ప్రకారం కట్న కానుకలు బట్టలు, బంగారం వగైరాలు అల్లుడికి అప్పగించినా, కాపిస్టు అయిన భర్త వెంకటేశ్‌కు ధన దాహం తీరలేదు.

భర్త రోజూ తాగి వచ్చి భార్యను బాగా గొట్టడం తాను ఎన్నోసార్లు చూశానని ఇరుగు పొరుగులు సాక్ష్యం చెప్పారు.

[illegible] రోజు [illegible] గుమ్మ [illegible] కూడా చేసుకున్నాడు. [illegible] ప్రతికి బయట పడివందుకు [illegible] అమెను మరింత హింసగా [illegible] సానాదని జానమ్మ తల్లితండ్రులు చెప్పారు.

ఈనెల 11తేదీన విశాఖపట్నం నుంచి వచ్చి జానికమ్మ తల్లితండ్రులు కూతుర్ను [illegible] సులకు పిర్యాదు [illegible] రమ్మ గాజు [illegible] హత్యా యత్నం [illegible] పోలీసులు వెంకటేశ్‌ను [illegible] కేసు దర్యాప్తు చేస్తూ అరెస్టు

ఢిల్లీకి ఏమిచెప్పినా

(1వ పేజీ తరువాయి)

మంది గిరిజనులు జీవనోపాధి చేసుకుంటున్నారని దేశంలోని మరి ఏయితర రాష్ట్రంలోనూ లేని విధంగా మనరాష్ట్రంలో 100 బీడీ ఆకులకు 30 నుంచి 35 పైసల వరకు చెల్లిస్తున్నామని ఆయన అన్నారు.

సామాజిక అడవుల పెంపకం కోసం "ఎన్.ఆర్.ఇ.పి.", "ఆర్.ఎల్.ఇ.జి.పి.", "సీడ్" పథకాల కింద అడవులను అభివృద్ధి చేస్తున్నామని ఇంతవరకు 20 కోట్ల మొక్కలను ఉచితంగా రాష్ట్రంలో సరఫరా చేశామని మంత్రి తెలిపారు.

అదేవిధంగా కమ్యూనిటీ ప్లాంట్లు, వరద నివారణకోసం రోడ్లు పక్కల, కాలువలు పక్కల గ్రామ గ్రామాలలోను చెట్ల నాటింపు కార్యక్రమం చేపట్టమని మంత్రి చెప్పారు.

పేదగిరిజన, హరిజనులకు సర్వరీ పెంపకంకోసం ఎన్నో ప్రాంతాలలో అనుమతి యిచ్చామని ఆయనన్నారు.

15 ఏళ్లకు వర్కింగ్ ప్లాన్

రానున్న 15 సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో వివిధ అడవుల సంరక్షణ, అభివృద్ధి, గిరిజన సంక్షేమ కార్యక్రమాల కోసం స్థిరమైన వర్కింగ్ ప్లాన్‌ను ఏర్పాటు చెయ్యాలని మంత్రి బూర్లీ సదస్సులో కోరారు.

ఇక అడవులలో ప్రభుత్వం నాటిన మొక్కలను పశువులు మేయకుండా చూసుకోవలసిన బాధ్యత స్థానిక గిరిజనులకు వుందని ఆమేరకు వారు తమ వంతు బాధ్యతను నిర్వహించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

కొత్తగా లక్ష హెక్టార్ల భూమితోఅడవుల పెంపకం

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో లక్ష హెక్టర్ల భూమిలో అడవుల పెంపకాన్ని పునఃప్రారంభిస్తున్నట్లుగా మంత్రి చెప్పారు. ఈ లక్ష హెక్టార్ల భూమి ప్రజలకు చెందినదని ప్రభుత్వం తన సొంత పెట్టుబడితో భూమిలో మొక్కలను నాటుతుందని ఆయన అన్నారు. అడవుల సంరక్షణ కోసం పటిష్ఠవంతమైన ప్రణాళికలను రూపొందించాలని తాము ఢిల్లీ సదస్సులో కోరామని మంత్రి చెప్పారు.

సామాజిక అడవుల పెంపకానికి స్థానికులైన ప్రజలు పూర్తిగా సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

ఇక కాగితం పరిశ్రమ మొదలైనవాటికి సంబంధించి భవిష్యత్తులో వారే వారికి కావలసిన ముడిపదార్థాలైన అటవీ సంపదను పెంచుకుని తయారు చేసుకోవాలని కాని వారు అడవులపై ఆధారపడరాదని, ముందు ముందు అటవీ సంపదను వారికి అమ్మే కార్యక్రమం వుండదని మంత్రి స్పష్టం చేశారు.

ఇక కలపపై ఆధారపడ్డ పరిశ్రమలకు అటవీ సంపద వ్యవహారంలో పాత కాంట్రాక్టులను రద్దుచేస్తూ, భవిష్యత్తులో కొత్త కాంట్రాక్టులను యివ్వబోమని మంత్రి తెలిపారు.

8వపంచవర్షప్రణాళికలో 15మిలియన్ల హెక్టార్ల భూమిలోఅడవిపెంపకం

8 వ పంచవర్ష ప్రణాళిక కాలంలో 15 మిలియన్ల హెక్టార్ల భూమిలో వివిధ అడవుల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు, కొన్నిచోట్ల అటవీ పెంపకం చెయ్యనున్నట్లు మంత్రి చెప్పారు.

వివిధ రాష్ట్రాల అడవుల సమస్యలను కేంద్రం పరిష్కరించకుండా, అధికారాలు అనుమతి ఇస్తే హక్కులను తన చేతిలో వుంచుకుని ప్రతి చిన్న వ్యవహారానికి కేంద్రం అనుమతికోసం ఎదురు చూస్తూ ఉండే విధానం మంచిదికాదని మంత్రి పేర్కొన్నారు.

జవహర్ రోజ్‌గార్ పథకం ప్రకారం కేంద్ర అడవుల అభివృద్ధికోసం వెచ్చించే నిధులను పంచాయితీలకు కేటాయించడంలో అర్థం లేదని అడవులకిచ్చే నిధులను అటవీ అభివృద్ధికోసం తప్పక కేటాయించాలని మంత్రి వివరించారు.

గిరిజనులకుపాడి

అడవులలో నివసించే గిరిజన సంక్షేమ అభివృద్ధి పథకం కింద గిరిజన మహిళలకు పాడి అవులను, బర్రెలను మంజూరు చేసినట్లు, తద్వారా గిరిజన మహిళాభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు మంత్రి శ్రీ కె. సురేంద్రరెడ్డి తెలియచేశారు.

టెలిగ్రామ్స్ : ఎయిరోఫైల్ ఫోన్స్ : 64/ [illegible]
డీ-ఎయిరింగ్ వగ్ మిషనరీతో నాణ్యతగా తయారు[illegible]
మా
ఉమా ఫైల్స్ కం[illegible]
బంగాళా పెంకులను ప్రోత్సహిస్తున్న మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషు[illegible]
నేడు 12వ వార్షికోత్సవ సందర్భ[illegible]
మా హృదయపూర్వక అభినందనల
మాచే నిర్మించబడిన శ్రీ దుర్గా గణపతి భాగ్యలక్ష్మి ఫైల్స్ కంపెనీని కూడ ప్రోత్సహింప ప్రార్థన.
జగ్గంపేట - ఫోన్ : 128
'ఉమా ఫైల్స్' కంపెనీ
జగ్గంపేట, తూ. గో. జిల్లా
16-5-89, జగ్గం[illegible]

Printed and Published for Nageshwara Rao, Estates by S. Nageshwara Rao, at the Andhra Patrika Pr[illegible] 1-2-365/5, Gaganmahal, Domalguda, Hyderabad-[illegible]
Editor: C.V. Rajagopal Rao [Hyderabad]
Chief Editor: S. Radhakrishna,
Phones: Business: 68092, Editorial: 68036